# అమ్మవారికి పూజలు..అన్నదానాలు


సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఆలయంలో రాజరాజేశ్వరిదేవి రూపంలో


బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లోని శ్రీభూలక్ష్మి అమ్మవారు


మంగళగౌరి దేవి అలంకరణలో శ్రీ కనకాల కట్టమైసమ్మ అమ్మవారు


మోండా డివిజన్ కుమ్మరిగూడ లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో


బీదలబస్తీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ధాన్యలక్ష్మి అలంకరణలో


దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బన్సీలాల్‌పేట్ డివిజన్ లోని పలు అమ్మవారి మండపాలను సందర్శించి పూజలు చేశారు. జబ్బార్ కాంప్లెక్స్, బండమైసమ్మనగర్ ప్రాంతాల్లో అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

**- బన్సీలాల్‌పేట్**


ఎస్ఆర్ నగర్ బీ– టైపు క్వార్టర్స్‌లో గౌతమ్‌రెడ్డి నెలకొల్పిన దుర్గామాత విగ్రహానికి మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారితో కలిసి పూజలు చేసిన ఎమ్మెల్యే తలసాని


గాంధీనగర్‌లో ..అమ్మవారిని దర్శించుకుంటున్న బీఆర్ఎస్ యుజన యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ


వారాసిగూడలో జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో


ప్రకాశ్‌నగర్‌లోని శ్రీభూలక్ష్మీ అమ్మవారు మహాలక్ష్మీ అమ్మవారి రూపంలో దర్శనం ఇచ్చారు. ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయ వ్యవస్థాకుడు విశాల్ సుదం ఏర్పాట్లు చేశారు.

– బేగంపేట


కంటోన్మెంట్ మూడోవార్డు మడ్‌ఫోర్టు అంబేద్కర్‌నగర్ బస్తీలోని నల్లపోచమ్మ ఆలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత, బోర్డు మాజీసభ్యురాలు అనితాప్రభాకర్ దుర్గామాతను దర్శించుకిని నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**- బొల్లారం**


న్యూ బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలోని విద్యా గణపతి ఆలయం ఆవరణలో బీఆర్ఎస్ యువజన నాయకుడు ఆర్.టీంకుగౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి మండపంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రకాశ్ భాంటియా పూజలు చేశారు.

**- కంటోన్మెంట్**


ముషీరాబాద్ : రాంనగర్‌లో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నిర్వాహకులు, బీఆర్ఎస్ నాయకుడు నాగులుయాదవ్


మోండా డివిజన్ కుమ్మరిగూడలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పెరుమాళ్ వెంకటేశ్వర స్వామి పాలక మండలి మాజీ సభ్యుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బస్తీ వాసులు మల్లికార్జున్, శరద్ సింగ్ ఠాగూర్, అంజనేయులు, స్వామి, దేవేందర్ జైన్, రాజ్ కుమార్, హరి, రాము, ప్రీత్ జైన్ పాల్గొన్నారు.

**- మారేడ్‌పల్లి**


బీదల బస్తీ గ్రౌండ్‌లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


కార్మికశాఖ కార్యాయంలో అమ్మవారి పూజ కార్యక్రమంలో కార్మిఖ శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఈ.గంగాధర్ అధికారులు చంద్రశేఖరం, నీలమ్మ

## పెండింగ్ పనులు పూర్తిచేయాలి



హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని సికింద్రాబాద్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలుఅభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు సికింద్రాబాద్ ఇన్‌చార్జి సంతోష్ కుమార్, అనిల్‌కుమార్, అమర్‌నాథ్ గౌడ్ పాల్గొన్నారు.

**- సికింద్రాబాద్**



## మంత్రికి ఆహ్వానం..


చిక్కడపల్లి, అక్టోబర్ 8 : లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ ఆలయంలో మహోత్సవాలకు హాజరు కావాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ జి. గౌతమ్‌కుమార్ పటేల్, కార్య నిర్వాహణాధికారి కె.సాంబశివరావు, ముఖ్య అర్చకుడు సాత్విక్‌శర్మ మంగళవారం మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## సుప్రభాత భావనలు పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

ముషీరాబాద్, అక్టోబర్ 8: జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో రచయిత పొత్తూరి సుబ్బారావు రచించిన సుప్రభాత భావనలు పుస్తకావిష్కరణ సభ జరిగింది. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా పాల్గొని సుప్రభాత భావనలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవి రమణ వెలమకన్ని, సాహివేత్త వై రామకృష్ణారావు, పి.వి.ఎల్. నరసింహారావు, వంశీ రామరాజు, పొత్తూరి జయలక్ష్మి, పి లలితవాణి, గుదిబండి వెంకటరెడ్డి, పెద్దూరి వెంకటదాసు పాల్గొన్నారు.


బీదల బస్తీ గ్రౌండ్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


పసుపు, కుంకుమల అలంకరణలో బల్కంపేట ఎల్లమ్మ.. శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో అమీర్‌పేట్ దుర్గమ్మ వారు




వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హోమం కార్యక్రమంలో


అమ్మవారిని దర్శించుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు నగేశ్ ముదిరాజ్


బీదలబస్తీలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలకు హాజరైన చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, ఎస్సై సబిత

– సికింద్రాబాద్

# లీలానగర్ ప్రగతి..తలసాని చొరవే

అమీర్‌పేట్, అక్టోబర్ 8 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అమీర్‌పేట్ డివిజన్ లోని లీలానగర్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి అన్నారు. అమీర్‌పేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.హనుమంతరావు, పార్టీ శ్రేణులతో కలిసి లీలానగర్ ప్రాంతాన్ని సందర్శించారు. 2023 సెప్టెంబర్‌లో అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చొరవతో మంజూరైన రూ. 90 లక్షల నిధులతో ఇక్కడి బీజేఆర్ నగర్ 2, లీలానగర్ మీదుగా బేగంపేట్ రైల్వేస్టేషన్ సమీపం వరకు వీడీసీసీ రోడ్డు నిర్మించాల్సి ఉన్నది. ఎన్నికల కోడ్ కారణంగా ఈ రోడ్డు నిర్మాణాలు అప్పట్లో జరగలేదు. ఎన్నికల తర్వాత అధికారుల అలసత్వం కాలనీవాసులకు ఇబ్బందిగా మారడంతో విషయాన్ని ఎమ్మెల్యే తలసాని దృష్టికి తీసుకువెళ్లామని, ఎమ్మెల్యే చొరవతో నిర్మాణాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మంగళవారం పార్టీ శ్రేణులు, కాలనీవాసులతో కలిసి నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించారు. పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చక్కటి రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.


లీలానగర్‌లో కాలనీవాసులతో కలిసి నిర్మాణాలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బతుకమ్మ..తెలంగాణ ప్రతీక


అమీర్‌పేట్ : జెక్‌కాలనీ ఐకాన్ అపార్ట్‌మెంట్స్ వద్ద సునీత, పద్మజ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. అతిథులుగా విచ్చేసిన కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారిని బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతిరెడ్డి ప్రభ, అన్నపూర్ణ సన్మానించారు.


కార్మిక శాఖలో .. జేసీఎల్ సునీత,నీలమ్మ ఉద్యోగులు


కార్మిక శాఖ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబురాలు

చిక్కడపల్లి,అక్టోబర్ 8 : ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో కార్మిక శాఖ కార్యాలయంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ జేసీఎల్ సునీత, డీసీఎల్ నీలమ్మ, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది బుతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

### నేడు బతుకమ్మ సంబురాలు..

గాంధీనగర్‌లో బుధవారం బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరుగుతుందని కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం బతుకమ్మ సంబురాలకు సంబంధించిన బ్రోచర్‌ను కార్పొరేటర్ ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు విజయ లక్ష్మి, సంధ్యారాణి, స్వప్న, సంయుక్త రాణి, కృష్ణ వేణి పాల్గొన్నారు.

అమీర్‌పేట్ : జెక్‌కాలనీ ఐకాన్ అపార్ట్‌మెంట్స్ వద్ద సునీత, పద్మజ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జరిగాయి. అతిథులుగా కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి విచ్చేశారు.

## ఎస్వీఐటీ కళాశాల ఆవరణలో రెండు వర్గాల మధ్య వివాదం

మారేడ్‌పల్లి, అక్టోబర్ 8 : సికింద్రాబాద్‌లోని మహబూబ్ కళాశాల ఆవరణలోని ఎస్వీఐటీలో రెండువర్గాల మధ్య మంగళవారం వివాదం జరిగింది. ఎస్వీఐటీ కళాశాల నిర్వాహణ బాధ్యతలు చూస్తున్న వెంకటనారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న కేవీకే రావు నిర్వహణ బాధ్యతలతో పాటు కళాశాలను 6న అర్ధ రాత్రి లోపు ఖాళీ చేయాలని మహబూబ్ కళాశాల అధ్యక్షుడు పి.ఎల్. శ్రీనివాస్ నోటీసులు ఇచ్చారు. ఒప్పందం మేరకు డబ్బులు చెల్లించకపోవడంతో వాళ్ల లైసెన్స్‌ను రద్దు చేశామని మంగళవారం ఉదయం కమిటీ సభ్యులతో ఎస్వీఐటీ కళాశాలలోకి వెళ్లి కరస్పాండెంట్‌గా తనను తాను ప్రకటించుకోవడంతో పాటు డైరెక్టర్లు, మిగితా కమిటీని ప్రకటించారు. వెంకట నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి కొత్త కార్యవర్గాన్ని ప్రకటించిన కేవీకే రావుకు ఎలాంటి సంబంధం లేదని కళాశాల అధ్యక్షుడు పి.ఎల్. శ్రీనివాస్ తెలిపారు. దీంతో అక్కడికి చేరుకున్న కేవీకే రావు..అప్పటి వరకు కొనసాగుతున్న డైరెక్టర్లు వారితో వాగ్వాదానికి దిగారు. 2015లో తాము కళాశాల నిర్వహణ బాధ్యతలు తీసుకున్నామని రావు చెప్పారు. తాము లైసెన్స్ మీద రాలేదని, జాయింట్ స్పాన్సర్లుగా రూ. 20 కోట్ల పెట్టుబడితో భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. అగ్రిమెంట్ చేసుకున్న రిజిష్టర్ డాక్యుమెంట్ ఉండగా, కోర్టులో కేసులు కొనసాగుతుండగా ఎలాంటి హక్కు లేకున్నా అక్రమంగా ప్రవేశించడం నేరమని దీనిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు కేవీకే రావు తెలిపారు.

**GENERAL PUBLIC NOTICE**

It is hereby informed to the General Public that my client entered into an agreement to purchase schedule property with Chava Suresh Babu, S/o. Ch.Venkata Rao, R/o. H.No. 7-1-621/13, S.R.Nagar, Hyderabad pertaining to the Flat bearing No. 106 in First Floor, with Municipal Door bearing No. 1-10-48/A/106, Known as "ASHOKA ORNATA" in premises No. 1-10-48/A/106, Sy.No. 169, Ganga Mahal Village, Musheerabad (Mandal), Ashok Nagar, Hyderabad. **Boundaries: East:** Open Sky, **West:** Open Sky, **South:** Open Sky, **North:** 4'-6" Wide Corridor.

If anybody got objection, claim or any interest persons they may be contact me within seven days (7 days) from the date of publication of this notice, thereafter sale deed will be executed and no future claims will be entertained. **Boundaries: East:** Open Sky, **West:** Open Sky, **South:** Open Sky, **North:** 4'6" Wide Corridor.

**Sd/- RAVI MOHAN,** Advocate
H.No. 12-11-1065/A, Boudhanagar, Warasiguda, Secunderabad-500 061,
**9989064021.**